21st century INDIA 040 6157 7555, 040 2389 5888 040 2389 5777

Make AndhraJyothy as your homepage

Solar Energy Charity
Helping Relieve Poverty Though The Provision of Solar Energy. Join Us!
Public Service Ads by Google

Hyderabad Properties Buy houses in Hyderabad



## లండన్‌లో వైభంగా ఉగాది సంబరాలు



లండన్, ఏప్రిల్ 19 : లండన్‌లో సర్వధారి నామ సంవత్సర ఉగాది సంబరాలు అంబరాన్నంటాయి. తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్(తాల్) ఆధ్వర్యంలో ప్రవాసాంధ్రులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా, లండన్‌లోని ఫోర్డ్ ప్రాంత పార్లమెంట్ సభ్యులు ఆర్‌టి హాన్ మైక్ గేఫ్స్ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు.

ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు డా. రాములు 'తాల్' తరపున తెలుగు వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. తాల్ చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరిస్తూ, ఈ కార్యక్రమ ఏర్పాటుకు సభ్యుల చేసిన కృషిని ప్రశంసించారు. ధర్మాన ప్రసాధరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. మిస్టర్ మైక్ గేఫ్స్ గారు మాట్లాడుతూ, భాష గొప్పతనాన్ని మరియు ఇంగ్లాండ్ ఆర్థికాభివద్ధికి తెలుగు ప్రజల వైవిధ్యత అవసరాన్ని నొక్కి చెప్పారు.

సంస్థ ప్రదాన కార్యదర్శి రామా నాయుడు, కోశాధికారి శ్రీదర్ వనం, కార్యనిర్వాహక మరియు సాంస్కృతిక కార్యదర్శి మహేష్ కుమార్ ఈ సందర్భంగా ప్రసంగించారు. తరువాత గుటాల కష్ణమూర్తి రచించిన 'మా తెలుగు తల్లి టంగుటూరి సూర్యకుమారికి మల్లె పూదండ' పుస్తకాన్ని ధర్మాన ప్రసాధరావు ఆవిష్కరించారు.



తాల్ ప్రతీ ఏటా ప్రధానం చేసే లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఈ సారి డా. కోనేరు ప్రసాద్ గారికి ప్రధానం చేసారు. హీల్ అనబడే అనబడే స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పి ఏ.పి.లో అండర్ ప్రివైజ్డ్ బాలలకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా కోనేరు ప్రసాద్‌కు ఈ అవార్డు ప్రదానం చేశారు.

కల్చరల్ టాలెంట్ అవార్డును భరత నాట్య విభాగంలో ప్రముఖ నర్తకి రాగసుధ గారికి మరియు సంగీత విభాగంలో ప్రముఖ గాయని విజయ లక్ష్మీ గారికి ప్రధానం చేశారు. అనంతరం సింగింగ్ స్టార్ విజయ లక్ష్మి తన సినీ గీతాలతో ప్రేక్షకులను 3 గంటల పాటు ఉర్రూతలూగించారు. స్ధానిక నాయకులు రేన్‌బో రాగాస్ మరియు పాడుతా తీయగా ఫేమ్ హరి తన గాన మాధూర్యంలో ముంచెత్తారు. ఈ ఉత్సవాలకు సువూరు 900 మంది హాజరై ఉగాది పచ్చడితో పాటు విందును ఆరగించారు.

మృతదేహ తరలింపుకు చిరు అభిమానుల సహాయం

ePaper New
Andhrajyothy Articles
VISION infiniti homes Infinite excitement
BUY - SELL - RENT & ADVERTISE www.sthiraasti.com
READ TTD NEWS
For Best Andhra Matrimonials
ఉలుకు పలుకు
సకాలమ్
sambhashana సంభాషణ
కాలమ్
ప్రాణహిత
సకల TRENDS
ఆంధ్రజ్యోతి క్యాలెండర్- 2008
అడుగు జాడలు
నా బాల్యం
స్వరూపం